కథానిక:

మద్రాసి

శ్రీమతి మాలతీచందూర్

మానవ దౌర్భాగ్యం మా వెన్నవస్తోంది. అయిదేళ్ల క్రితం ప్రాణాలు అరిచేతుల్లో వుంచుకు భార్యాబిడ్డల్ని వెంటబెట్టుకు కట్టుబట్టల్తో రంగూన్ నుంచి బతుకు జీవుడా అని బయట పడ్డాను. ఆ కష్టాల్లో "డబ్బూ వద్దు దాడూ వద్దు, బతికుంటే చాలు-యింక ధనార్జనా అనేమాట యెత్తను"-అని లెంపలేసుకున్నాను. ప్రాణాల్తో వుంటే ఎల్లాగో అల్లా బతకవచ్చు ననుకున్నాను.

అబ్బే-ధనంమీద మమకారం వొపట్టాన పోతుందా! అయిదేళ్ల అనంతరం పడకష్టాలు మరుపుకొచ్చాయి. మళ్లీ ధనం, దర్జా, దర్పం యిలాంటివి కావాలని నాలోని అహం గోల పెట్టింది. యుద్ధం అయిపోయింది. మనుషుల్ని కొత్త కదలనిస్తున్నారు. సంపాయించిన మేడలు కూలాయో వున్నాయో చూసుకోమని మనసు వేధిస్తోంది.

సరే, రంగూన్‌కి ప్రయాణం కట్టాను భార్యాబిడ్డల్ని గుంటూరులో వదిలి. యుద్ధం అయిపోయినా కాకిబట్టలవాళ్లు ఎక్కడ పడితే అక్కడ ప్రత్యక్షం అవుతూనే వున్నారు. టికట్లు దొరకడం లేదు. అయిదేళ్లనుంచి ఎక్కడ చూసినా యీ కాకి గుడ్డలే. చచ్చేవాళ్లు చావగా యింతమంది జనం ఎక్కడనుంచి వూరుతున్నారో!

రంగూన్‌కి పాస్‌పోర్టు దొరికేవేళకి తల ప్రాణం తోకకి వచ్చింది. అలాంటప్పుడు వేరే కాబిన్ అంటే దేవేంద్రవైభవం అన్నమాటే! నాది డబుల్ బెర్తు కాబిన్ నలుగురుండే కాబిన్ కాకపోవడం ఒకవిధంగా అదృష్టమే. సాయంత్రం నాలుగింటికిగాని స్టీమరు బయలుదేరదు. వూళ్లోకి వెళ్లి అవీ యివీ కొనుక్కుని పోర్బరు చేరాను. కష్టమ్సు యిత్యాది లాంఛనాలైనాక కాబిన్‌లోకి అడుగుపెట్టేవేళకి మూడున్నర అయింది. నాపక్క బెర్తుమీద ఎవరిదో బెడ్డింగూ వగైరా సామానులు పరిచివున్నాయి. మరో కాకిమనిషి కాబోలు.

అలా కాసేపు ముందుహాల్లోకి వెళ్దామని బయలుదేరాను. జేబులో పేక సద్దుకు డైనింగ్ హాలులో [illegible] దగ్గిర కూచుని పేకముక్కలు పరుచుకు పేషన్సు ఆట మొదలెట్టాను. చుట్టూ కాకిమనుషుల గోల, కూలీల అరపులు. ఎడబాటు ఏడుపులు. మనసు పేకమీద లగ్నం అవడంలేదు. ఆలోచిస్తూ కూచున్నాను.

"మీరు, మిస్టర్ చక్రధర్ కదూ" అంటూ కుర్చీవెనక మనిషి చనువుగా నిల్చున్నాడు.

ఎవర్రా బాబూ అంటూ వెనక్కి తిరిగాను. ఖద్దరులుంగీ - బుష్‌కోటూ-లోపల బనీను లేదు. గుండీలు విడిపోయి గుండె పైకి కనబడ్తోంది. నన్ను సమాధానం యివ్వనివ్వకుండానే "మీ పేరు ముందే చూశాను. కాబిన్‌లో మీరూ నేనూ కలిసివుంటాము." అంటూ పక్కకుర్చీలో కూలబడ్డాడు.

నేను తలవంచుకు పేకముక్కల్లో పడ్డాను. అలా పూసుకొచ్చే మనుషుల్ని చూస్తే నాకు గిట్టదు. ఈమనిషితో నాలుగు రోజులూ కాబిన్‌లో ఎలా గడపడమా అని ఆలోచిస్తున్నాను.

"అరకు రాజుమీద యిస్పేటురాణి వెయ్యండి-అదుగో వచ్చేస్తోంది ఆట..."

నాకు మహాచికాగ్గా వుంది. పేషన్సు ఆడేటప్పుడు మరోమనిషి పక్క కూచుని వూరికే చెప్తూంటే లాగి లెంపకాయ కొట్టాలనిపిస్తుంది. మారుమాటాడకుండా పేకముక్కల్ని ఏత్తేసి బాక్సులో పెట్టాను.

నాలుగు నిముషాలు మాటలాడి వొదిలించుకుందామని "ఎక్కడనుంచీ? అన్నాను.

"యిక్కడనుంచే"

"ఏభాగంనుంచీ?"

"మద్రాసీని"

ఏడిచినట్టే వుంది. మద్రాస్ ఏమిటి? తెలుగువాడా- తమిళుడా - మళయాళీయా- కన్నడుడా - ఏప్రాంతంవాడో చెప్పక మద్రాసీ నంటాడేమిటి?

జేబులోంచి సిగరెట్టుకేసుతీసి ఆఫర్ చేశాడు. ఇద్దరం సిగరెట్లు ముట్టించాం.

నాకు మహాచికాగ్గా వుంది. *"love at first sight"* అంటారుగాని నాకు *"Hatred at first sight"* కలిగింది. [illegible] కుని శిక్ష చేసేట్టులేదు. తన ధోరణిప్రకారం తను మాట్లాడుకుపోయేరకం. బాబోయ్ యీమనిషితో నాలుగుగళ్లూ - నాలుగు రాత్రిళ్లూ గడపాలా! భాష రాని కాకివాడే నయం యీ మనిషికంటే. ఏమిటో యీమనిషి అంటే సదభిప్రాయం కలగలేదు.

"ఈ స్టీమర్లో అరడజను సివిలియన్సు ప్రయాణంచేస్తున్నారు. ఒక భార్యాభర్తలు. ఆయన బ్రిటిష్ కొన్పల్లో పనిచేస్తున్నాడు. మరిద్దరు వర్తకులూ - మీరూ నేనూ మిగిలిన వాళ్లంతా మిలిట్రీవాళ్లే. మనం ఆరుగురం కూచుని హాయిగా రిటరేచర్ ఆడుతూ టైము గడిపెయ్యచ్చు. మనమిద్దరం కాబిన్‌లో కూచుని డిక్ ఆడొచ్చు" అంటూ చెప్పుకుపోతున్నాడు.

" నాకు రేబిక్క ఎత్తుకొస్తోంది. స్టీమర్లో ఎవరు ప్రయాణం చేస్తే నాకేం! ఏదో నాడబ్బూ దస్కం పోయి వేమొస్తకుంటూంటే. ఈమనిషి వదలడేం.

"అదుగో-అటు చూడండివాళ్లే నే చెప్పిన దంపతులు. ఆవిడ మంచిచదువుకున్నదానికి మల్లే వుంది. యిటే వస్తున్నారు. మీకు పరిచయం చేస్తాను." అంటూ వాళ్లవైపు నవ్వుతూ వెళ్లాడు. ఈమనిషి తన ప్రభావం స్టీమర్లోని ప్రతివాళ్లమీదా విసిరేస్తాడు కాబోలు.

"వీరు మిస్టర్ అండ్ మిసెస్ రావ్"

"ఈయయన మిస్టర్ చక్రధర్" అంటూ మాకు పరిచయం చేశాడు.

మిస్టర్ రావు పొట్టిగా లావుగావున్నాడు. చూపుల్ని పట్టి మనిషి మితభాషిలా కనపడ్డాడు. చిన్ననోరు, పొడుగాటి ముక్కు. అతనిభార్య పచ్చగా నాజూగ్గా వుంది. వేషభాషల్ని బట్టి నాగరికయువతి అని చెప్పొచ్చు. గొప్పఅందగత్తె కాదు. కాని ఆకర్షణగల మొహం. కళ్లు నల్లమబ్బుల్లా వున్నాయి. చూసీ చూడగానే భర్త యీమెకు తగ్గ వుజ్జీ కాదనిపించింది.

నల్గురం మాటల్లో పడ్డాం. భార్యని ఆరేళ్ల క్రితం మద్రాసు పంపాడట.

"ఆరేళ్లయింది రంగూన్‌నుంచి కాలం కదిపి. యుద్ధసూచనలు కనపడగానే మా ఆవిడని మద్రాసు పంపాను. మాకజిన్‌యింట్లో యిన్నాళ్లనుంచీ వుంది అసలు మళ్లా తిరిగి యిలా కలుసుకుంటా మనుకోలేదు. ఇప్పుడు కూడా అతికష్టంమీద యిరవైరోజుల శలవు దొరికింది. వచ్చేటప్పుడు ప్లేన్‌లో లిప్టు దొరికింది. ఇప్పుడింక సముద్రం తప్పలేదు."

"అల్లాగా" అన్నాను.

మాపిన్నికొడుకు R. I. A. F. లో చేరాడు. పాపం. ఏడాది తిరక్కుండా చచ్చిపోయాడు. ఒక్కగా నొక్క కొడుకు. మా చిన్నన్న లక్షలు ఆర్జించాడు అవడిపంట్ల వ్యాపారంలో. కాని ఎవరుతినను" అన్నాడు మద్రాసీ.

నా కతని మాటల్లో నమ్మకం కుదరటం లేదు. అంతా కోతలేమో! మాట్లాడటం కోసం యీకథలన్నీ నేమో?

"పోనీ మిమ్మల్ని పెంచుకోలేక పోయారా?" అన్నాను ఏడిపిద్దామని.

"మా చిన్నాన్నకి నన్ను చూస్తే గిట్టదు. అయినా నావ్యాపారం నా కుందిగా?"

అవును. యీ డబ్బుని చూస్తే ఎవరికి గిడుతుంది?

"మీరేం వ్యాపారం చేస్తూంటారు?" అని ప్రశ్నించాను తిరిగి.

మాతాత రంగూన్‌లో వజ్రాలవ్యాపారం చేస్తూండేవాడు. మానాన్న కలపవర్తకం చేసేవాడు. నేను రాళ్లవర్తకం చేస్తున్నాను" అన్నాడు మద్రాసీ.

"రాళ్లంటే?" అన్నాడు రావు.

"రోడ్డు కాంట్రాక్ట్సు—కంకర కొట్టించడం, మంచి రహదార్లు వేయించడం— అలాంటివి. కాని, నాకు రత్నాలవ్యాపారం అంటే మహాయిష్టం" అన్నాడు మద్రాసీ.

రావుభార్య ఒక్కమాటకూడ మాట్లాడలేదు. దూరాన్నవున్న దేన్నో చూస్తోంది. మనిషి చలాకీగానే కనిపిస్తోంది. కానీ పెదవి మెదపదేం? గడిచినకాలాన్ని గురించి ఆలోచిస్తోందా? లేక భవిష్యత్తునిగురించి కలలు కంటోందా?

స్టీమర్లో యిద్దరు సివిలియన్సు వచ్చారు. అంతా పిచ్చిపాటీ మాట్లాడుకున్నాం. కాని అందరిలోనూ మాటకారి మద్రాసీయే.

అది ప్రయాణంలో రెండో రోజు పొద్దుటనుంచీ మా మద్రాసీకి క్షణం తీరిక లేదు. కెప్టెన్ దగ్గిరనుంచి కళాసులుదాకా అందరూ అతని ఫ్రెండ్సే. నేనుమటుకు బతికి బయటపడ్డాను. కాబిన్‌లో కూచుని వెల్సు చదువుతున్నాను. సాయంత్రం అయిదింటికి కాబిన్ బయటకొచ్చి డెక్ మీద కెళ్లాను. మద్రాసీ. రావూ రావుభార్యా, వర్తకులూ, అనగా నేను మినహా మిగిలిన అయిదుగురూ సివిలియన్సూ నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

"రండి. మీగురించే అనుకుంటున్నాము. సంభాషణ మంచిపాకంలో పడింది అంటూ కుర్చీ చూపించాడు మద్రాసీ. "వజ్రాలు పరీక్షించడం అందరికీ రాదు. ఆ వజ్రాలవల్లే కోటికి పడగెత్తిన మాతాత మామూలుమనిషి అయిపోయాడు."

కోతలు మళ్లీ కోతలు మొదలెట్టాడన్నమాట.

రావుభార్య నిశ్శంగా కూచునివుంది.

(36-వ పేజీ చూడుము)



తెల్లనైనటువంటియు,
శుద్ధమైనటువంటియు,
మనోహరమైన పరిమళముతో
గూడినటువంటియునైన ఈ సబ్బుతో
మీ చర్మమును సుందరముగాకూడ ఉంచండి!

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 246-172 TL

జీవితాన్ని తిరస్కరించడానికి మత వర్గంలో అడుగుపెట్టవలసిన అవసరంగాని, సన్యాసి కావలసిన అవసరంగాని లేదు. నిషేధాలతోనూ, బహిష్కారాలతోనూ చుట్టుకోబడి మనలో చాలామంది జీవితాన్ని తిరస్కరిస్తాం. హైందవభావనా ప్రధానాశయాన్ని వివరిస్తూ జీవితంపైన విశ్వాసపూర్వకఅంగీకారాన్ని ఒత్తిచెబుతాడు. జీవితాన్ని ఒక అపూర్వ అనుభూతిక్రింద యెదుర్కోవాలి. దాని సాధ్యతలకి సహకారం యివ్వాలి.

రవీంద్రుని రచనలన్నింటిలోనూ మూడు విషయాలు ముఖ్యం—

1. ఆధ్యాత్మికసంపదల శేషత్వాన్ని ఆంతరంగికపారిశుద్ధ్యంవల్ల అంతర్జీవిత అభ్యసనంవల్ల సాధించడం.

2. కేవలతిరస్కార బహిష్కారాలలోని వ్యర్థత; పరిశుద్ధపరిపూర్ణ జీవితాభివృద్ధిలోని అవసరం.

3. అందరియందు- హీనదీనవిహ్వలులందు సైతం స్వయంసిద్ధ సాంత్వనదృష్టి.

పురాతనవిషయాలెన్నో అంతరించిపోయి, క్రొత్త క్రొత్త విషయాలు పై పైకి వచ్చేకాలంలో ఒక భారతీయనాయకుడు నిజమయిన జీవితమూల్యాలపైన ఒత్తి చెప్పడం యెంతో హర్షింపతగ్గవిషయం.

మద్రాసీ

(18 వ పేజీ తరువాయి)

మనిషి యీ పరిసరాల్లో వున్నట్టు లేదు. ఆమె మెళ్లోని రాళ్ల నెక్లెసు ధగధగ మెరుస్తోంది.

"అయితే రవ్వల్ని ఎలా పరిక్షించాలో మీకు తెలుసా?" అన్నాడు రావు హేళనగా.

"ఆహా—మాపనే అది. నాది వజ్రాల వర్తకం కాకపోయినా, వాటి మంచీ చెడ్డా నిర్ణయించే జ్ఞానం మాకు వంశపారంపర్యంగా వస్తోంది. మా తాత మా నాన్నకి చెప్పాడు. మా నాన్న నాకు చెప్పాడు. వజ్రాన్ని పదిగంటలు పరీక్షించక్కర్లేదు. ఒక్కసారి మాస్తే చాలు. యిట్టే చెప్పెయ్యొచ్చు." వుత్సాహంతో మద్రాసీ.

"అల్లాగా—" అన్నాడు రావు.

"ఉదాహరణకి చూడండి. మీ భార్య మెడలో వున్నదే అది స్వచ్ఛమైన రవ్వలదని కళ్లు మూసుకు చెప్పొచ్చు. అసలు దాని తీరే చెప్తుంది."

రావుభార్య వులిక్కిపడి మద్రాసీవంక చూసింది. మోటుమనిషి కాకపోతే నలుగుర్లో పట్టుకు ఆటదానిమెడలో నగను గురించి మాట్లాడుతాడా? ఎంత నవనాగరికస్త్రీ అయితేమటుకు, పరాయిమొగాడు తన మెడలోని వస్తువుగురించి అంటూంటే కాస్త ఖంగారుపడదూ?

రావు గట్టిగా డెక దద్దరిల్లేటట్లు నవ్వుతున్నాడు. ఆమె బెదురు, భర్తనవ్వూ—నా కేమిటో చిత్రంగా వుంది.

"వారంరోజులక్రితం మా జానకి నలభై రూపాయలకి ఆ నెక్లెస్ కొనుక్కొచ్చింది. మీ నక్కిరవ్వల నెక్లెస్ కొనేపాటి డబ్బే నాదగ్గిర వుంటేనా..." నవ్వుతున్నాడు రావు.

భలేపనయింది. మద్రాసీ పొగరుకి శాస్తి జరిగింది. అన్నిటిలోకీ తల దూరుస్తాడాయన. ఇమిటేషన్ నెక్లెసుని పట్టుకు రవ్వలనెక్లెస్ అంటాడా? అందరం పక్కున నవ్వాము. జానకిమాత్రం మద్రాసీవంక దీనంగా చూస్తోంది. పాపం తన నెక్లెస్వల్ల అతనికి అవమానం కలిగిందని సానుభూతా?

మద్రాసీ తొణక్కుండా, "మీరంతా పొరబడ్డారు. అది రవ్వలనెక్లెస్. నేను నొక్కి చెప్పగలను. పందెం వేస్తాను. ఏం? చెప్పండి. నూరు—రెండువందలు. నాలుగు వందలు పందెం వేస్తాను. మా జేబులో వున్నదంతే. రవ్వల పరీక్షలో నేను పొరబడ్డం అనేది ఎప్పుడూ జరగలేదు. ఆవిడను నెక్లెస్ తీసి యిమ్మనండి" అంటున్నాడు మద్రాసీ.

అందరికీ సరదాగా వుంది. రావు నవ్వుతోనే వున్నాడు. జానకి దీనంగా మద్రాసీ వంక చూస్తోంది. పోనీ, ఏషాపులో కొన్నదో చెప్పదేం? మద్రాసీని పొరబడ్డావని ఖండించదేం?

"కొక్కెం నొక్కుకుపోయింది రావటం లేదు" అంది నీరసంగా.

"నే తీస్తానుండు" అన్నాడు రావు. వెనక్కివెళ్లి నెక్లెస్ వూడతీసుకొచ్చి టేబుల్ మీద పెట్టాడు. మద్రాసీ జేబులోంచి నాలుగు నూరురూపాయలనోట్లూ - చిన్న అద్దమూ తీసి టేబుల్ మీద పెట్టాడు. మాకు మంచిహుషారుగా వుంది. రవ్వల నెక్లెస్ టేబుల్ మీద పెట్టి, రవ్వని పరీక్షగా అద్దంలోంచి చూసి-మద్రాసీ "నేను చెప్పలా" అంటూ విజయసూచకంగా కళ్లు పైకెత్తాడు. అతని చూపులు జానకిచూపుల్ని కలిశాయి. ఎరగనట్టు మరోసారి రవ్వని పరీక్షించి "పొరపడ్డాను. యివి మామూలురాళ్లు యివిగో నేను వోడిన నాలుగు వందలూ." అంటూ నెక్లెసూ-నోట్లూ రావువైపుకు తోశాడు మద్రాసీ.

నా కిదంతా చాలా ఆశ్చర్యంగా వుంది. అందరం మద్రాసీపొగరు అణిగినందుకు సంతోషించాం. మద్రాసీ వుత్సాహంగా మళ్లీ ఖబుర్లాడుతున్నాడు.

మర్నాటి వుదయం కాబిన్లో షేవ్ చేసుకుంటున్నాను. మద్రాసీ పక్కమీద పడుకుని ఏదో హిందీపాట విజిల్ వేస్తున్నాడు.

కాబిన్ తలుపుసందుల్లోంచి ఒక కవరు లోపలికి పడింది. తలుపు తెరిచి చూశాను. ఎవరూ లేరు.

కవరుపైన మద్రాసీ అని రాసివుంది. మద్రాసీచేతి కిచ్చాను. విప్పాడు. లోపల నాలుగు నూరురూపాయల కాయితాలూ, *Thanks* అని రాసిన చిన్న చీటీ వున్నాయి. సంతకం లేదు.

ప్రశ్నార్థకంగా చూశాను. ఎవరు-ఏమిటి అన్నట్టు.

"మరి-అందమైన పెళ్లాన్ని ఆకేర్లు పట్నంలో వొదుల్తే ఏం జరుగుతుంది? సత్తె కాలపు మొగుడు." అన్నాడు నిర్లక్ష్యంగా.

ఆక్షణంనుంచీ మద్రాసీ అంటే గౌరవం ఏర్పడింది.